నేడు కంటోన్మెంట్‌లో డిజిటల్ కార్డుకు శ్రీకారం

కంటోన్మెంట్, అక్టోబర్ 2: ప్రతి పథకానికి ఇకపై ఒకే కార్డు ఆధారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర సర్కారు డిజిటల్ కార్డుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రతి కుటుంబానికి ఇచ్చే కార్డులో కుటుంబసభ్యుల వివరాలన్నీ నమోదై ఉండనున్నాయి. ఆరోగ్య, సంక్షేమ పథకాలతో పాటు రేషన్ సరుకులకు సైతం ఉపయోగపడేలా రూపొందించారు. అధికారికంగా రాష్ట్ర సర్కారు నేడు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి క్లాసిక్ గార్డెన్ వద్ద డిజిటల్ కార్డులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

ఓయూ వీసీగా మాదిగ ప్రొఫెసర్‌ను నియమించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 2: ఓయూ వైస్ చాన్స్‌లర్‌గా మాదిగ ప్రొఫెసర్‌ను నియమించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ డిమాండ్ చేశారు. వీసీలను ఎంపికచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సెర్చ్ కమిటీ సమావేశాలు గురువారం నిర్వహించనున్న నేపథ్యంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొమ్ము శేఖర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 107 ఏళ్ల చరిత్ర కలిగిన ఓయూకు వీసీలుగా మాదిగలను నియమించడంలో పాలకులు వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలనా అనుభవం, సీనియారిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అన్ని అర్హతలు కలిగి ఉన్న మాదిగ ప్రొఫెసర్లు సైతం రేసులో ఉన్నారని, వారిని వీసీగా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నేటి వరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలిలో మాదిగలకు కనీస ప్రాతినిధ్యం లేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా మండలిలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తాళ్ల అజయ్, క్రాంతి, ప్రణయ్, దుర్గం వెంకన్న, చౌట గణేశ్, మహేశ్, రాజీవ్ ప్రదీప్, షాల్మియా, ఆంజనేయులు, నవీన్, రవి తేజ, విజయ్, కార్తీక్, ప్రేమ్, వేణు, రామకృష్ణ, శ్రీను, పరమేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

సంబురంగా బతుకమ్మ ఆరంభం

● బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

బేగంపేట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో చిన్నారులు



సనత్‌నగర్ జెక్‌కాలనీలో బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన వేడుకలు

కంటోన్మెంట్: ఆడపడుచులు అంబరాన్నంటేలా జరుపుకునే బతుకమ్మ సంబురాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు ఆలయాలు, ప్రధాన కూడళ్లకు చేరుకుని ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో సందడి చేశారు. గౌరమ్మను తయారు చేసి భక్తి శ్రద్ధలతో కొలిచారు. వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అనంతరం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నీటి కొలనుల్లో నిమజ్జనం చేశారు.

బేగంపేట్‌లో బతుకమ్మలతో మహిళలు

జెక్‌కాలనీలో బతుకమ్మ

అమీర్‌పేట్: జెక్‌కాలనీలో బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు వేడుకలకు సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, కార్పొరేటర్ కొలను లక్ష్మి రెడ్డి హాజరయ్యారు. ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చింతిరెడ్డి ప్రభ, ఎస్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో తొలిరోజు మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

బేగంపేట్‌లో బతుకమ్మ ఉత్సవాలు

బేగంపేట్: రాంగోపాల్‌పేట్, బేగంపేట్ డివిజన్లలో బతుకమ్మ ఉత్సవాలు బుధవారం ప్రారంభం అయ్యాయి. మహిళలు, యువతులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడారు.

బాల్యం నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంచాలి

విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న సాయిబాబా, తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 2: స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత సాయిబాబా ఆధ్వర్యంలో చిలకలగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు పతకాలను అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే ఆటలను అలవాటు చేయాలని, శారీరక శ్రమ ఉంటే ఎలాంటి రోగాలు ధరిచేరవని ఆయన అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లికార్జున్‌రెడ్డి, క్రీడాకారులు, కోచ్‌లు, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఎంజీ రోడ్డులో రక్తదాన శిబిరం

మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్లడ్ బ్యాంక్, ఐపీఎం, నారాయణగూడ, తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో బుధవారం సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత కోట నీలిమ, మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం సందర్శించారు. మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలంధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ అరుణ తదితరులు పాల్గొన్నారు. – బేగంపేట

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను నిలిపివేయాలి

చిక్కడపల్లి, అక్టోబర్ 2: గ్రూప్స్-1 మెయిన్స్ పరీక్షల నిర్వాహణను వెంటనే నిలిపివేయాలని నిరుద్యోగ జేఏసీ నాయకలు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం అశోక్‌నగర్‌లో గాంధీ చిత్రపటానికి గ్రూప్స్-1 మెయిన్స్ పరీక్ష నిర్వాహణను నిలిపివేయాలంటూ వినతి పత్రం సమర్పించి వినుత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాయకులు జనార్దన్, సుధీర్‌నాయక్ మాట్లాడుతూ గ్రూప్స్-1 ప్రిలిమ్స్ పరీక్షపై సుమారుగా 33 కేసులు దాఖలు అయ్యాయని చెప్పారు. ఆ కేసులన్నీ పరిష్కరించిన తర్వాతనే మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాడ్ చేశారు. గ్రూప్-1 పరీక్షలో అన్ని తప్పులతడకలే అని, 150 ప్రశ్నలకు 20 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని అన్నారు. కేసులన్నీ పరిష్కరించిన తర్వాత మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు శిశనంద స్వామి, విశాల్, యోగేందర్, అర్జున్, ఝాన్సీ తదితరలు పాల్గొన్నారు.

దీపావళి తర్వాత ప్రజా క్షేత్రంలోకి

బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

బేగంపేట్, అక్టోబర్ 2: తన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్టు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రకటించారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లి కార్యాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటుచేశారు. తలసాని మాట్లాడుతూ తమ సోదరుడు తలసాని శంకర్‌యాదవ్‌ను కోల్పోయి దు:ఖంలో ఉన్నామని, ఈనెల 6న తన జన్మదినం సందర్భంగా ఎలాంటి వేడుక నిర్వహించవద్దని కోరారు. ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ, దేవీ నవరాత్రులు ఘనంగా జరుపుకోవాలని చెప్పారు. బతుకమ్మ ఉత్సవాల వద్ద అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దీపావళి తర్వాత ప్రత్యేక కార్యచరణతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లనున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి, హేమలత, మహేశ్వరి, డివిజన్ల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేశం రాజు, బాల్‌రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

అమీర్‌పేట్: సీనియర్ సిటిజన్స్ డేను పురస్కరించుకొని ఎస్ఆర్‌నగర్ మాగ్నిస్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. 250 మంది ఉచిత డయాబెటీస్, బీపీ, బరువు పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్సీ కోదండరాం పాల్గొని మాగ్నిస్ ఎండీని అభినందించారు.

క్విజ్ విజేతలకు బహుమతులు

ముషీరాబాద్: విమల సాహితీ సమితి హైదారాబాద్ ఆధ్వర్యంలో తెలుగు సాహితీ లిటరరీ క్వెస్ట్-సాహిత్య క్విజ్ కల్చరల్ సెంటర్‌లో జరిగింది. కందకూరి వీరేశలింగం, కొలకలూరి ఇనాక్ సాహిత్యంపై నిర్వహించిన పోటీల్లో పలువురు విజేతలకు కళారత్న బిక్కి కృష్ణ బహుమతులు అందజేశారు.

వయోవృద్ధులను కాపాడుకోవాలి

కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

చిక్కడపల్లి, అక్టోబర్ 2: రాబోయే తరాలకు మంచి మార్గాలను అందించే వయోవృద్ధులకు కాపాడుకోడంతో పాటు వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-320ఏ, డిస్ట్రిక్ట్ 320డి, గాంధీనగర్ సిటిజన్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం దోమలగూడలోని ఏవీ కళాశాలలో 21 వయోధికుల దినోత్సవం, మెగా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కొడండరాం హాజరయ్యారు. కార్యక్రమంలో నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీ రోడ్డులో స్వచ్ఛ భారత్

బేగంపేట్, అక్టోబర్ 2: గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కళాసీగూడ, ఎంజీ రోడ్డు ప్రాంతాల్లో కార్పొరేటర్ చీర సుచిత్ర, కొంతం దీపికతో కలిసి వీధులను శుభ్రం చేశారు. పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సనత్‌నగన్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

సికింద్రాబాద్: స్వచ్ఛత సేవ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమ పాల్గొన్నారు. సీతాఫల్‌తమండిలోని సురేశ్ థియేటర్ దగ్గర శ్రమదానం చేశారు. ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం అని అన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఈఈ వెంకటేశ్, రాంకీ ఫౌండేషన్ ఇన్‌చార్జి దశరథ్, ఎస్ఎఫ్ఐలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతలో కార్మికులే కీలకం

అడ్డగుట్ట: పరిసరాల పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీతరమేశ్ అన్నారు. బుధవారం మెట్టుగూడలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కారించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు లేకుంటే అపరిశుభ్రతతో రోడ్లు అస్తవ్యస్తంగా మారుతాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన డిప్యూటీ మేయర్

ఉస్మానియా యూనివర్సిటీ: తార్నాక డివిజన్‌లో ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులను నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత బుధవారం సన్మానించారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ నయీం, నాగార్జుననగర్ స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్ శివను ఘనంగా సన్మానించారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, డీఈ వెంకటేశ్, రాంకీ దశరథ్, ఎస్ఎఫ్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీ

ముషీరాబాద్: ప్రధాని జన్మదినం సందర్భంగా సేవా పక్వాడలో భాగంగా బుధవారం అడిక్‌మెట్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. వడ్డెరబస్తీ కమ్యూనిటీహాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ పాల్గొన్ని విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు శేషసాయి, సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పైడి రాకేశ్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితారెడ్డి, బీజేపీ నాయకులు నరేశ్‌కుమార్, మోహన్, సుబ్రహణ్యంబాబు, కౌండిన్యప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత హెచ్చరించారు. నగరాన్ని బిన్ ఫ్రీ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. మాణికేశ్వరీనగర్ డంపింగ్ పాయింట్‌ను బుధవారం ఆమె పరిశీలించారు. డంపింగ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశామన్నారు.

మహాత్ముడి మార్గమే మనకు స్ఫూర్తి

గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

గాంధీ దవాఖానలోని నివాళులర్పించిన సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి

తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్



ఎంజీ రోడ్డులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్/ముషీరాబాద్, అక్టోబర్ 2: మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆయన చూపిన మార్గం అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం గాంధీనగర్‌లోని కెనరా బ్యాంక్ సమీపంలోఉన్న గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యుజన విభాగం నాయకుడు ముఠా జయసింహ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాకేశ్‌కుమార్, ముఠా నరేశ్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, రవిశంకర్‌గుప్తా, హెచ్.హనుమంతు, కిరణ్ పాల్గొన్నారు.

రాంనగర్ ఈసేవా వద్ద

రాంనగర్ ఈసేవా వద్ద మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో నేత శ్రీనివాస్, జెల్ల భిక్షపతి, రోహిత్‌కుమార్, సిరిగిరి శ్యామ్, ప్రేమలతారెడ్డి, సత్యనారాయణ, ముస్తాఫా, అరుణ్, వెంకటేశ్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

మాణికేశ్వరీనగర్‌లో

తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లోని గాంధీ విగ్రహానికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి నివాళులర్పించారు. బౌద్ధనగర్‌లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాపూజీకి పద్మారావుగౌడ్ నివాళి

గాంధీజీ ఆశయాలు అనుసరించ దగినవని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, క్యాంపు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

న్యూబోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్

శాస్త్రినగర్‌లో

అడ్డగుట్ట శాస్త్రినగర్‌లో కాంగ్రెస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గంటా రాజుసాగర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. రాజు సాగర్, జాఫర్, నాగభూషణం, కృష్ణారావు, ప్రభాకర్, రాములు, సాయి, రామలీల, చంద్రకళ, లక్ష్మి పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో

మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత, బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, అనిత, పాండుయాదవ్‌తో పాటు నేతలు ముప్పిడి మధుకర్, టీఎన్ శ్రీనివాస్, ప్రవీణ్‌యాదవ్, పింజర్ల మురళీ యాదవ్, రాజాసింగ్ పాల్గొన్నారు. న్యూబోయిన్‌పల్లిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. మడ్‌ఫోర్డ్ గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి బోర్డు మాజీ సభ్యురాలు నివేదిత నివాళులర్పించారు. బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద గాంధీ చిత్రప్రపటానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. రసూల్‌పురా గన్ బజార్‌లోని గాంధీజీ విగ్రహానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ నివాళులర్పించారు.

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఐదో వార్డు వాసవినగర్ కమ్యూనిటీహాల్ వద్ద గాంధీ విగ్రహానికి నివాలర్పించిన ప్రముఖ సామాజిక వేత్త తేలుకుంట సతీశ్‌గుప్తా, కాలనీవాసులు

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మహాత్మా గాంధీనగర్‌లో గాంధీ విగ్రహానికి బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, బస్తీవాసులు పూలమాల వేసి నివాలర్పించారు.

లష్కర్‌లో

సికింద్రాబాద్ మహాత్మాగాంధీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాద్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సనత్‌నగర్ కాంగ్రెస్ నేత కోట నీలిమ, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం సాంస్కృతిక, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

గాంధీనగర్‌లో

చిక్కడపల్లి: గాంధీనగర్ ఘనంగా మహాత్మా గాంధీ జయంతి నిర్వించారు. స్థానిక కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్, డీఎంసీ ఖార్ మోహియుద్దీన్, ఏఎంఓహెచ్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. నగర కేంద్ర గ్రంథాలయంలో గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి నిర్వహించారు. మహానీయుల చిత్రపటాలకు గ్రంథాలయ కార్యదర్శి పద్మజ నివాళులర్పించారు. ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో

సికింద్రాబాద్: చిలకలగూడలోని గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ హేమ నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, శంకర్, రవి, మస్తాన్, సతీశ్, మహిళ నాయకులు సరోజిని, లలిత, శ్యామల, ఝాన్సీ పాల్గొన్నారు.

రాంనగర్ ఈసేవా వద్ద మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతిలో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

మడ్‌ఫోర్డ్ గాంధీనగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత నివేదిత, బోర్డు మాజీ సభ్యులు అనిత

న్యూబోయిన్‌పల్లిలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

ఫుట్‌బాల్ స్కేటింగ్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: రాష్ట్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. బుధవారం మామిడిపల్లి(రంగారెడ్డి)లో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజీఎమ్)లో సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. కొత్త కార్యవర్గంలో ఖాజా పాషా(అధ్యక్షుడు), నసీరుద్దీన్(ఉపాధ్యక్షుడు), రాజిరెడ్డి(కార్యదర్శి), ఎహసాన్ అహ్మద్(సంయుక్త కార్యదర్శి), షాజన్ బేగమ్(కోశాధికారి) ఎన్నికయ్యారు.

డెక్కన్ డెర్బీ విజేత అర్కాడియన్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: మలక్‌పేటలోని హైదరాబాద్ రేస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డెక్కన్ డెర్బీ చాంపియన్‌షిప్‌లో అర్కాడియన్ టీమ్ విజేతగా నిలిచింది. బుధవారం ఆఖరి వరకు హోరాహోరీగా రైడింగ్ అర్కాడియన్ టీమ్ తరఫున జాకీ సక్లయిన్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. గుర్రాన్ని అద్భుతంగా దౌడ్ తీపిస్తూ అందరికంటే అగ్రస్థానంలో నిలిపాడు. టోర్నీ విజేతగా నిలిచిన అర్కాడియన్ టీమ్ ఓనర్ సైరస్ పాలియా, ప్రెనీ పాలియాకు నిర్వహకులు రూ.94లక్షల ప్రైజ్‌మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేస్ క్లబ్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, రేస్‌టు విన్ వ్యవస్థాపకుడు వై గోపీ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖ డిజైనర్ శివన్, నరేశ్ వైవిధ్యంగా రూపొందించిన డ్రెస్సులతో మోడళ్లు క్యాట్‌వాక్‌తో అలరించారు.

టీటీ చాంప్ రిషబ్‌సింగ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో రిషబ్ సింగ్, అనియా ఆనంద్ విజేతలుగా నిలిచారు. బాలుర అండర్-17 విభాగంలో తరుణ్ కేదార్‌నాథ్, అక్షయ్ వరుసగా రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నారు. బాలికల కేటగిరీలో శ్రీవిద్య, శ్రీ సాన్వి రన్నర ప్‌గా నిలిచారు. బుధవారం సికింద్రాబాద్ గుజరాతీ సేవామండల్ వేదికగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో డీసీపీ మధుకర్, టీఎస్‌టీటీఏ ప్రధాన కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, కోశాధికారి రాజ్‌కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.